
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 37.4 : కనిష్ఠం 25.8
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
ఆదివారం 8 జూన్ 2025



పనులు చేసి బిల్లులు రాని ఎంబీలు సమర్పించండి

బిచ్కుంద, జూన్ 7(ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామ పంచాయతీల్లో పనులు చేసి బిల్లులు రాని ఎంబీలను సమర్పించాలని బిచ్కుంద మున్సిపల్ కమిషనర్ హయ్యూమ్ తెలిపారు. పట్టణంతో పాటు గోపన్‌పల్లి, కందర్‌పల్లి, దౌత్తపూర్ గ్రామ పంచాయతీ చేసిన పనుల వివరాల ఎంబీలను కమిషనర్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

9 నుంచి డీఈఈ సెట్
ధ్రువపత్రాల పరిశీలన

నిజామాబాద్ అర్బన్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రెండు సంవత్సరాల డీఈఎల్ఈడీ/డీపీఎస్ఈ కోర్సుల ప్రవేశానికి ఇటీవల నిర్వహించిన డీఈఈసెట్ 2025 ప్రవేశ పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు వారికి కేటాయించిన తేదీల్లో నగరంలోని నాగారంలో గల డైట్ కళాశాలలో ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని డైట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట హాల్‌టికెట్, ర్యాంక్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ ధ్రువపత్రం, కుల ధ్రువపత్రం, 10వ తరగతి, ఇంటర్ మెమోతో పాటు 4వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్లు, ఇతర రిజర్వేషన్లు ఉంటే ఆ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. డీఈఈ సెట్ వెబ్‌సైట్‌లో అభ్యర్థులు హాజరుకావాల్సిన తేదీ, స్థలం వివరాలు ఉన్నాయని కావున అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలన్నారు. ఇతర వివరాల కు 63095 35759, 88864 48818 నెంబర్లను సంప్రదించాలన్నారు.

27 నుంచి స్పెషల్ టూర్ ప్యాకేజ్ బస్సులు

కామారెడ్డి టౌన్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): స్పెషల్ టూర్ ప్యాకేజ్ బస్సులు ఈనెల 27 నుంచి ప్రారంభిస్తున్నామని కామారెడ్డి డిపో మేనేజర్ కరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామారెడ్డి నుంచి వరంగల్ వెయ్యి స్తంభాల గుడి, భద్రకాళీ గుడి, రామప్ప దేవాలయం, లక్నవరం చెరువు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దర్శించుకుని కామారెడ్డి వరకు పెద్దలకు రూ.850, పిల్లలకు రూ.500లుగా ఉంటుందని స్పెషల్ ప్యాకేజ్ టూర్ ప్రాతిపదికన డీలక్స్ బస్సులు ఇవ్వబడునని తెలిపారు. కామారెడ్డి నుంచి హైదరాబాద్ బిర్లా మందిర్, సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, జూపార్క్ ఒకరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు దర్శించుకుని తిరిగి కామారెడ్డి వరకు పెద్దలకు ఒక్కరికి రూ.500, పిల్లలకు రూ.300 స్పెషల్ ప్యాకేజ్ టూర్ ప్రాతిపదికన డీలక్స్ బస్సులు ఇవ్వబడునని తెలిపారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన శృతి



మహమ్మద్‌నగర్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మహమ్మద్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని శృతికి ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్‌షిప్) పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ స్కాలర్‌షిప్ సంవత్సరానికి రూ.12 వేలను నాలుగు సంవత్సరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థికి, గ్రామస్థులతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు వారికి వారే నిర్ణయించుకునేందుకు వీలుగా ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటుందని తెలిపారు.



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నమూనా

- జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల మంజూరు
- జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం
- జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని మద్నూర్‌లో స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన
- కదలిక లేని భవన నిర్మాణ పనులు
- అడ్మిషన్లపై ఎలాంటి ప్రకటన చేయని విద్యాశాఖ
- అడ్మిషన్లు జరిగితే ఒక్కో స్కూల్లో 2,560 మంది విద్యార్థులకు అవకాశం
- 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యా బోధన
- ప్రస్తుతం జిల్లాలో 60కి పైగా రెసిడెన్షియల్ స్కూళ్లు

ఈ సారి ఇంటిగ్రేటెడ్‌లో..
అడ్మిషన్‌లు జరిగేనా?

కామారెడ్డి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేసింది. అయితే మరో వారం రోజుల్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లలో అడ్మిషన్‌లు జరుగుతాయా లేదా అనేది స్పష్టత లేదు. అడ్మిషన్లపై విద్యాశాఖ సైతం ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. అయితే ఇదివరకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం మద్నూర్‌లో స్థలాన్ని గుర్తించి శంకుస్థాపన సైతం చేశారు. కానీ నిర్మాణ పనుల్లో మాత్రం ఎలాంటి కదలిక లేదు. ప్రైవేట్ భవనాలనైన అద్దెకు తీసుకుని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు మంజూరు

జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలైన జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు రాష్ట్రప్రభుత్వం ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేసింది. అయితే జుక్కల్ నియోజకవర్గంలో మద్నూర్ మండల కేంద్రంలో స్థలాన్ని గుర్తించి గతంలోనే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన సైతం చేశారు. అయితే ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సైతం ఇటీవల ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేసింది. నియోజకవర్గ పరిధిలో స్కూళ్లను ఎక్కడ ఏర్పాటు చేయాలనేది జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాన్ని నిర్మించేందుకు సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలం అవసరం కానుంది. ఇంత మొత్తంలో ప్రభుత్వ స్థలం కోసం నియోజకవర్గంలో సర్వే చేస్తున్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనే ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దాదాపు పట్టణ కేంద్రంలోనే భవనం నిర్మించే అవకాశం ఉంది.

అడ్మిషన్‌లు జరిగితే ఒక్కో స్కూల్‌లో 2,560 మంది విద్యార్థులకు అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్‌లు ప్రారంభిస్తే ఒక్కో పాఠశాలలో 2,560 మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు అవకాశం దక్కనుంది. ఈ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులు నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకోనున్నారు. ఈ పాఠశాలలో వేర్వేరు బ్లాక్‌లు ఉంటాయి. ప్రతీ స్కూల్‌లో 30 మంది చొప్పున 120 మంది ఉపాధ్యాయులు పని చేయనున్నారు. అలాగే లైబ్రరీలో 5వేల పుస్తకాలు, కంప్యూటర్ కేంద్రంలో 60 కంప్యూటర్‌లు ఉండనున్నాయి. అన్ని తరగతి గదుల్లో డిజిటల్ బోర్డుల ద్వారా విద్యాబోధనలు చేయనున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ గురుకుల భవనాలు నిర్మించే ప్రాంతాల్లో 25 ఏళ్ల క్రితం నుంచి అక్కడి ఉష్ణోగ్రతలు, వర్షపాతం, చలి, వేడిగాలల తీవ్రత తదితర వాతావరణ అంశాలను ఆరికిటెక్ట్ సంస్థ పరిగణనలో ఉంది. వాతావరణానికి అనుకూలంగా భవనాలను నిర్మించనున్నారు. ప్రతీ డార్మిటరీ గదిలో 10 బెడ్లు, రెండు బాత్రూంలు ఉండేలా ప్రణాళికలు చేశారు.

సొంత భవనాలు ఉంటేనే మేలు

విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పరిసరాల అవసరాలకు అనుగుణంగా యువ గ్రాడ్యుయేట్‌లు, నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధనలు చేసేవిధంగా ఏర్పాట్లు చేయనున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఐటీ, ఆవిష్కరణలను ప్రోత్సహించే విధంగా విద్యార్థులకు విద్యాబోధన చేసేందుకు ప్రభుత్వం (మిగతా 8వ పేజీలో)



సమస్యల వలయంలో గ్రామాలు
- పల్లెల్లో కానరాని ప్రత్యేక అధికారులు
- పారిశుధ్యం అస్తవ్యస్తం
- పెరుగుతున్న సమస్యలు
- ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు

7

పల్లెల్లో సాగు సందడి
- ఈ ఏడాది ముందుగానే ప్రవేశించిన రుతుపవనాలు
- ఏరువాక పౌర్ణమికి ముందే ప్రారంభమైన సాగు పనులు

7

ఖాళీగా ప్రభుత్వ వృద్ధాశ్రమం
- నిజామాబాద్ జిల్లా రాంపూర్‌లో ప్రారంభమైన ప్రభుత్వ వృద్ధ ఆశ్రమం
- సర్వ హంగులు, వసతుల కల్పనతో ఏర్పాటైన ఆశ్రమం



నిజామాబాద్‌లో తొలి కరోనా కేసు

నిజామాబాద్ అర్బన్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కరోనా మళ్లీ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాలో మొదటి కరోనా కేసు శనివారం నమోదైంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఓ వ్యక్తికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యుల నమూనాలను సేకరించి చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేశారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తిని క్యారంటైన్‌కు పంపించారు. కరోనా మళ్లీ వ్యాప్తి చెందుతున్న తరుణంలో జిల్లాలో మొదటి కేసు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.

యువతకు యశ్వంత్ ఆదర్శం : ఎస్పీ



కామారెడ్డి టౌన్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకు చెందిన యువ పర్వతా రోహకుడు భూక్య యశ్వంత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. శనివారం యశ్వంత్ ఎస్పీని కలిసి తాను అధిరోహించిన మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఎత్తైన శిఖరాల ఫొటోలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనను అభినందించాడు. యశ్వంత్ భవిష్య త్తులో మరింత ఎత్తైన శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

సబ్‌స్టేషన్ ఎదుట అల్లాపూర్ గ్రామస్థుల ధర్నా



సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న అల్లాపూర్ గ్రామస్థులు

పెద్ద కొడప్‌గల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలో విద్యుత్ సమస్యల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పెద్ద కొడప్‌గల్ సబ్‌స్టేషన్ ఎదుట అల్లాపూర్ గ్రామస్థులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కొడప్‌గల్ సబ్‌స్టేషన్ నుంచి ఒక ఫీడర్ ద్వారా అల్లాపూర్ గ్రామానికి విద్యుత్ సరఫరా జరుగుతుంది. అయితే ఈ గ్రామానికి సంబంధించిన విద్యుత్ పనులన్నీ పెద్ద కొడప్‌గల్ సబ్‌స్టేషన్ నుంచే పర్యవేక్షణ చేస్తారు. గత ఆరు నెలల కిందట ఈ గ్రామానికి జూనియర్ లైన్‌మెన్ ఉండేవారు. ఆ తర్వాత వేరే చోటుకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. దీంతో ఆనాటి నుంచి నేటి వరకు ఈ గ్రామానికి సంబంధించి విద్యుత్ పర్యవేక్షణ చేసేవారు కరువయ్యారు. గత వారం రోజుల కిందట గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో గ్రామంలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో గ్రామానికి ఇంత వరకు త్రీఫేజ్ సరఫరా లేదని గ్రామస్థులు తెలిపారు. దీంతో విసుగు చెందిన గ్రామస్థులు శనివారం పెద్ద కొడప్‌గల్ సబ్‌స్టేషన్ ముందు ఆందోళన నిర్వహించారు. తమ సమస్య పరిష్కరించేంత వరకు ఇక్కడి నుంచి కదలబోమని కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి ఏఈ పవన్ సబ్‌స్టేషన్‌కు చేరుకుని సోమవారం వరకు గ్రామానికి జూనియర్ లైన్‌మెన్‌ను నియమిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ గ్రామస్థులు అంబరెడ్డి, మార్గం పండరి, గోవింద్ రావ్, రాంచందర్ రావ్, బాబురావ్, పద్మరాములు, నారుగొండ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గెంటేసి ఇంటికి తాళం

- ఏఎస్పీని ఆశ్రయించిన వృద్ధ దంపతులు
- మూడవ కుమారుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన
- న్యాయం చేస్తానని ఏఎస్పీ హామీ
- ముగ్గురిపై కేసు నమోదు



తల్లిదండ్రులను బట్టలు, వంట సామగ్రితో బయటకు వెళ్లగొట్టి ఇంటికి తాళం వేసిన దృశ్యం

భిక్కనూరు, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): తాము బతికున్నంత కాలం భూమి పంపకాలు చేపట్టనని చెప్పిన తల్లిదండ్రులను కుమారుడు ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టి బట్టలు, వంట సామగ్రిని బయట పడేసి ఇంటికి తాళం వేసుకున్న అమానవీయ ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే గ్రామానికి చెందిన మర్రి బాగవ్వ-రాములు దంపతులు. వీరికి నలుగురు కుమారులు ఉన్నారు. వీరికి గ్రామంలోని 1530 సర్వే నెంబరులో 5.04 ఎకరాల భూమి ఉండగా నలుగురు కుమారులకు ఎకరం చొప్పున గతంలోనే పట్టా చేసి మిగితా ఎకరం నాలుగు గుంటల భూమిని తన వద్దనే ఉంచుకున్నారు. కాగా నలుగురు కుమారుల్లో మూడవ కుమారుడు చంద్రం ప్రేమ పెళ్లి (మిగతా 5వ పేజీలో)

త్యాగాలకు ప్రతీక బక్రీద్



ఈద్గా వద్ద ప్రార్థనలకు హాజరైన ముస్లింలు (ఇన్‌సెట్‌లో) మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ
- ఇళ్లలో, మసీదుల్లో బక్రీద్ వేడుకలను జరుపుకున్న ముస్లింలు

కామారెడ్డి టౌన్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. బక్రీద్ వేడుకల్లో భాగంగా ఆయన శనివారం కామారెడ్డి పట్టణంలోని కోర్టు సమీపంలో గల ఈద్గా వద్ద ప్రార్థనలు చేసి అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వమానవాళికి అందిస్తుందని తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్పగుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు. సకల మత విశ్వాసాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో, దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసి మెలిసి జీవించేలా గంగా, జమునా తహజీబ్‌ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థించానని తెలిపారు. తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగించాలని అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ఇంటి వద్ద గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, నాయకులు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, ఐరేని సందీప్, దేవరాజ్‌గౌడ్, గోనె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్‌లు వంశీ, శివకృష్ణ మూర్తి, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజిబొద్దీన్‌కు బీఆర్ఎస్ నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, గైని శ్రీనివాస్‌గౌడ్, మాసుల లక్ష్మీనారాయణ, సంగీ మోహన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

బక్రీద్ సందర్భంగా పటిష్టభద్రత ఏర్పాటు
- ఎస్పీ రాజేష్‌చంద్ర

బక్రీద్ పండుగను పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలోని ప్రధాన ఈద్గాలు, మసీదులను ఎస్పీ రాజేష్‌చంద్ర స్వయంగా సందర్శించారు. ఇస్లాంపూర్, గొల్లవాడ, ఇంద్రనగర్ కాలనీ, బాంబేకాలనీ, సైలాన్‌బాబాకాలనీ, బతుకమ్మకుంట, అశోక్‌నగర్, విద్యానగర్ ప్రాం తాల్లో ఉన్న మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పండుగలను సుఖ సంతోషాల నడుమ, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఒకరి మత సంప్రదాయాలను మరొకరు గౌరవించాలని తెలిపారు. ముస్లింల త్యాగానికి, ధర్మ నిబద్ధతకి ప్రతిక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తి శ్రద్ధలతో బక్రీద్ జరుపుకుంటున్న ముస్లింలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్యరెడ్డి, ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, కైలాస్ శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ నాయకులు



ముజిబొద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్పీ

బోధన్ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం



ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్7(ఆంధ్రజ్యోతి): బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం కాయకల్ప బృందం సందర్శించింది. వినయ్ సింగ్‌తో వచ్చిన బృందం ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యంపై రోగులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర 40అంశాలకు సంబంధించి వివరాలను సేకరించామని బృందం సభ్యులు వినయ్ సింగ్ తెలిపారు. ఆసుపత్రిలోని నివేదికను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామన్నారు. బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డుకు సరిపడ అర్హతలు ఉన్నాయని వీటినికి విడతల వారిగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పూర్తి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు మెగావత్, మరియా, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాహుల్ కుమార్, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ సుమంత్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

నాగాపూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఇందిరమ్మ లబ్ధిదారులు

కమ్మర్‌పల్లి, జూన్ 7: (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగ చేపట్టి అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల తొలిబిల్లు లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమకాగా శనివారం నాగాపూర్ గ్రామ లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలో పైలెట్ గ్రామంగా నాగాపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామంలోని మొదటి విడతగా 81 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా రెండో విడత మరో 5 మందికి మంజూరు వచ్చింది. ఇందులో 40 ఇళ్లకు మార్క్ అవుట్ ఇవ్వగా 9 మంది లబ్ధిదారుల ఇళ్లు బేస్‌మెట్ లెవల్‌కు చేరుకోవడంతో వారికి ప్రభుత్వం మొదటి విడతగా లక్ష రూపాయలు వారవారి బ్యాంక్ ఖతాల్లో జమచేయడం జరిగిందని మిగిలిన ఇండ్లనిర్మాణ పనులు కొనసాగుతన్నట్లు కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ కప్పదండి అశోక్, కాంగ్రెస్ నాయకులు పాలెపు రాజేశ్వర్, శశిధర్, కిషన్, గంగాధర్, రమేష్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న నాగభూషణ్

నవీపేట,జూన్7(ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిగామకు చెందిన జి.నాగభూషన్ శనివారం దళిత రత్న అవార్డు అందుకున్నారు. మహనీయుల జయంతి సందర్భంగా సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో శనివారం కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.శివ, గౌరవ అధ్యక్షులు రాజ్ గగన్ తదితరులున్నారు.



ఏర్గట్లలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



మైనారిటీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



నందిపేటలో..

జిల్లా అంతటా బక్రీద్ పండుగ వేడుకలు

ఏర్గట్ల,జూన్ 7(ఆంధ్రజ్యోతి):బక్రీద్ పర్వదిన వేడుకలు శనివారం మండలంలోని ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ రోజున ముస్లింలు ఉదయాన్నే ఈద్గాలకు తెల్లవారు జామునే నుండే కొత్త బట్టలు ధరించి ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ముస్లింలు సోదరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంతో పాటు సాలూర, బోధన్ మండలాల్లోని అన్ని గ్రామాలలో మైనారిటీ సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుండి మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టినట్లు ఈద్గా ఇమామ్ తెలిపారు. ప్రార్థనల అనంతరం మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలయ్ బలయ్‌తో బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, ప్రభాకర్, ధూప్‌సింగ్, తలారి నవీన్, గుండెటి శంకర్, ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్ తదితరులున్నారు.

నవీపేట: మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నవీపేట, నాగేపూర్, యంచ, బినోల, నాగేపూర్ తదితర గ్రామాలలోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రుద్రూరు: రుద్రూరు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కోటగిరి:త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లింసోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లోని పలు గ్రామాలలో ఈద్గాల వద్ద ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరినొకరు కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని కుర్బాని చేసి పలువురికి పంచిపెట్టారు. కోటగిరి మండలంలోని కోటగిరి, ఎత్తొండ, యాద్గార్‌పూర్, పొతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం, హంగర్గ ఫారం, పొతంగల్, కల్లూర్ గ్రామాలలో ముస్లింసోదరులు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం బక్రీద్ పండగను ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాలలో ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజ్‌లు చేశారు. అనంతరం మైనార్టీ పెద్దలు ఒకరునొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, బడేమియ పాషా, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలంలో శనివారం ముస్లింలు త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త ఇబ్రహింఅలెసలాం త్యాగాన్ని స్మరించుకుంటూ.. బక్రీద్ పండగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం గ్రామశివాలోని ఈద్గాల వద్దకు తగ్బీర్ ఆలపిస్తూ చేరుకుని పేష్‌ఈమామ్‌ల ఆధ్వర్యంలో ఈద్-ఉల్-అజ్‌హా (బక్రీద్ పర్వదిన ప్రత్యే నమాజ్) సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతా సుఖశాంతులతో ఉండాలని వర్షాలు కరవాలని ప్రత్యేక దువాలో అల్లాను వేడుకున్నారు. మండలంలోని చౌట్‌పల్లి ఈద్గాలో హసాకొత్తూర్, బషీరాబాద్, చౌట్‌పల్లి ముస్లింలు, కోనాసముందర్ ఈద్గాలో అమీర్‌నగర్ కోనాసముందర్ గ్రామాల ముస్లింలు, ఉప్లూర్, కమ్మర్‌పల్లి గ్రామాల ఈద్గాలవద్ద అయ గ్రామాల ముస్లింలు ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం పరస్పరం ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్నిపురష్కరించుకొని మండలం ముస్లిం సోదరులకు మండలంలోని ప్రజాప్రతినదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుకంకెట బుచ్చన్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల అధ్యక్షుడు సుంకెట రవి, రేగుంట దేవేందర్ మండల అధికారులు, వివిధ పార్టీ నాయకులు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు,పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ఈద్గాలవద్ద స్థానిక ఎస్సై అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేశారు.

నందిపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బక్రీద్ పండగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. బక్రీద్ పండగ సందర్భంగా మేకలు, గొర్రెలను బలిచ్చి పేదలకు, బంధువులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ కమిటీ అధ్యక్షులు శౌకత్ బారీ, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు సయ్యద్ హుస్సెన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ తదితరులు ఉన్నారు.

మాక్లూర్: ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో మండలంలో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల వద్ద ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

రామారెడ్డి: ముస్లిం సోదరులు ఈద్గా పండుగ వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్, మద్దికుంట, అన్నారం, ఉప్పల్వాయి, పోసానిపేట్, కన్నాపూర్, గిద్ద, మోషంపూర్ తదితర గ్రామాల్లో శనివారం ముస్లింలు చిన్న, పెద్దలు ఒకరికి ఒకరు తోడుగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని సీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామారెడ్డి ఎస్ఐ రాజారాం నేతృతంలో పోలీసులు ఈద్గా వద్ద భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింపెద్దలు, పోలీసులు, తదిత రులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండల కేంద్రంతో పాటు రెంజర్ల, తదితర గ్రామాలలో శనివారం ముస్లీంలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, బిఆర్‌ఎస్ నాయకులు బద్దంనర్సారెడ్డి, రఫీ, ఫయూం, యాకూబ్‌పాషా, ఇలియాస్ షైమాద్, రహీం, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.



హంగర్గ ఫారంలో..



ఒకరినొకరు ముబార్ తెలుపుకుంటున్న ముస్లింలు



కమ్మర్‌పల్లిలో..



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ జడ్పీ చైర్మన్



జక్రాన్‌పల్లిలో..

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కోటగిరిలో బడిబాట నిర్వహిస్తున్న దృశ్యం



బెల్లాల్‌లో బడిబాట దృశ్యం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈవో



కుప్కల్ గ్రామంలో అడ్మిషన్లు చేసుకుంటున్న ఉపాధ్యాయులు

కోటగిరి,జూన్7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కోటగిరి మండల కేంద్రంలోని వినాయక్ నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ తరగతి బోధన వంటి అనేక అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు. పొతంగల్ మండలంలోని కారేగాం క్యాంప్‌లోనూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబాట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా కృషి చేస్తామని ఎంఈవో శంకర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొలంబాస్, పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు, వసతులు ఉన్నాయని, సర్కారు బడుల్లోనే విద్యార్థులను చేర్పాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు సూచించారు. శనివారం బెల్లాల్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం, తదితర అన్ని రకాల చదువుకు అవసరమయ్యే వస్తువులను ప్రభుత్వం అందజేస్తుందని ప్రిన్సిపాల్ చంద్రకళ అన్నారు. కావున తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించాలని భీమ్‌గల్ ఎంఈవో స్వామి అన్నారు. పట్టణంలో జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ప్లెక్సీలు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న బోజనం, నోట్‌బుక్స్ , యూనిఫాం అందజేస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింబాద్రి, శివకుమార్, రాజేందర్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం మోతె గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కుప్కల్ తాండా, కుప్కల్ గ్రామంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం వైద్య గణేష్, పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి సివి నర్సింహారావు, ఉపాధ్యాయులు మంచె గణేష్, మహేందర్,నత్నయ్యలు బడిబాట కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యబోధన ఉంటుందని ప్రభుత్వం ద్వారా మధ్యాహ్న బోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందించడం జరుగుతుందని వివరించారు.6వతరగతి నుంచి 10 వతరగతి వరకు అడ్మిషన్లు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారని హెచ్‌ఎం గణేష్ తెలిపారు.

బాల్కొండ:చిట్టాపూర్‌లోని ప్రేమ్‌నగర్ కాలనీలో శని వారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపా.ధ్యాయుడు, ఉపాధ్యాయులు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలను గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సుదర్శనచారి, నర్సారెడ్డి, మహర్షి, శ్రీనివాస్, రామారెడ్డి, రాజేంధర్, పద్మ, ఉపాధ్యాయల బృందం పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జక్రాన్‌పల్లి , జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల బీజేపీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్ అన్నారు. శనివారం జక్రాన్‌పల్లిలో సబ్‌ఖ సాత్ సాబ్‌ఖ వికాస్, సబ్‌కా విశ్వాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బీజేపీలో చేరిన జగదీశ్వర్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, సా యిలు, నరేందర్ రెడ్డి, విక్రం, సంతోష్, భూమేశ్వర్, విజయ్‌కుమార్,శ్రీకాంత్, రాజుల, కార్తీక్, విజయ్, దత్తుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



లోలం జగదీశ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

పాఠశాలల్లో దోమల నివారణ మందు పిచికారీ



పాఠశాలల్లో దోమల మందును పిచికారి చేయిస్తున్న వైద్య సిబ్బంది

ఆర్మూర్ రూరల్ , జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని గిరిజన సంక్షేమ పాఠశాల, మామిడిపల్లిలోని తపస్వి స్వచ్ఛంద సేవా పాఠశాల, ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం దోమల నివారణ మందును పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ సబ్‌యూనిట్ అధికారి సాయి మాట్లాడుతూ పాఠశాలలు త్వరలో ప్రారంభం కాబోతున్న సందర్భంగా వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులు వస్తారని ముందస్తుగా దోమల నివారణ కోసం మందును పిచికారి చేశామన్నారు. ప్రతీ ఒక్కరు తమ పరిసరా ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలను అరికట్టడానికి తమవంతు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో వైద్య సిబ్బంది జక్కుల మోహన్, సాగర్, గణేష్, నరందర్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కుద్వాన్‌పూర్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

నందిపేట , జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో శనివారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. బామని సాయన్నకు రూ. 15వేల 500లు, వేల్పూర్ సాయినాథ్‌కు రూ. 55వేల 500లు, కాపుగంటి కమలకు రూ. 60వేలు, కోల్‌కొండ అక్కమ్మ రూ. 16వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం యువమోర్చ అధ్యక్షుడు మంగ్లారపు నవీన్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సుంకరి రాజు, సీనియర్ నాయకులు చాకలి లింగన్న,శ్రీకాంత్,తేజ, మహిపాల్, అనుదీప్, వినిత్, సన్ని తదితరులున్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు బీజేపీ పట్టణ అధ్యక్షు డు మందుల బాలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాన్‌శీను, బాండ్లపల్లి నర్సరెడ్డి, ఖాందేష్ ప్రశాంత్, బాశెట్టి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

దివ్యాంగుల బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● 9న బోధన్‌లో దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమం

బోధన్‌రూరల్,జూన్7(ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బడిబాట కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులను గుర్తించడానికి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు స్నేహ సోసైటీ ఫర్ రూరల్ కన్‌స్ట్రషన్ కార్యదర్శి సిద్దయ్య తెలిపారు. శనివారం ఆయన బోధన్‌లో మాట్లాడారు. ఈ నెల 9న బోధన్‌లోని మహలక్ష్మి కల్యాణ మండపంలో ఉదయం 10గంటలకు దివ్యాంగుల గుర్తింపు కార్యక్రమం ఉంటుందన్నారు. మానసిక వికలాంగులు, అంధుల ప్రత్యేక అవసరాల గుర్తింపు శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. 18సంవత్సరాల లోపు వయసు కలిగిన మానసిక వికలాంగులు, బుద్ది వికాసం చెందని మానసిక వికలాంగుల పిల్లలను శిబిరానికి తీసుకురావాలన్నారు. చూపు తక్కువగా ఉండి బ్లాక్ బోర్డుపై రాసిన అక్షరాలు కనబడని వారు అంధత్వంతో పాటు మరొక్క వైకల్యం కలిగిన వారు అర్హులన్నారు. అంధ విద్యార్థులకు బ్రెయిలీ లిపిలో ప్రత్యేక విద్యను అందిస్తున్నామన్నారు. కావున దివ్యాంగుల, మానసిక వికలాంగుల పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట కుమార్ రోడే, స్నేహ సోసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

బోధన్‌రూరల్,జూన్7(ఆంధ్రజ్యోతి):ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్ చేసినట్లు బోధన్ తహసీల్దార్ విఠల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం సుంకిని నుంచి బోధన్ వైపుకు ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తీసుకెళ్తున్నట్లు పక్కా సమాచారంతో వాటిని పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన ప్రభుత్వ నిబంధనలు పాటించకున్న కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నవీపేటలో సెల్‌ఫోన్ చోరీ

నవీపేట,జూన్7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వారాంతపు సంతలో శుక్రవారం నవీపేటకు చెందిన పలారం సాయికుమార్ సెల్‌ఫోన్ చోరీకి గురైంది. బాధితుడు తెలిపిన ప్రకారం వారాంతపు సంతలో వెదురు బుట్టలు, గంపలు అమ్ముతుండగా గుర్తు తెలియని దొంగలు తన సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. చోరీకి గురైన సెల్‌ఫోన్ సుమారు 20వేల రూపాయల విలువ ఉంటుందని, ఈ విషయంపై నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రతీ వ్యక్తి మొక్కలు నాటాలి



భీమ్‌గల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

భీమ్‌గల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ప్రతీ వ్యక్తి తనవంతుగా రెండు మొక్కలు నాటి సంరక్షించాలని భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. శనివారం భీమ్‌గల్‌లోని 1వ వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ ముందుకు సాగుతుందని ప్రతీ వ్యక్తి తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించాని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు జేజే నర్సయ్య, వాక మహేష్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, ఆర్పీలు పాల్గొన్నారు.







నిజామాబాద్ నగరంలో ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



సంప్రదాయ వస్త్రాలంకరణలో చిన్నారులు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీక గా ముస్లింలు ఈ పండుగను జరుపు కోవ డం ఆనవాయితీ. ఉదయం పూట కొత్త దు స్తులు ధరించి సమీపంలోని ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పేద లకు, బంధువులకు కుర్బాని పంపిణీ చేశారు.



●(స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్)







భిక్కనూరులో..

పునాది దశలోనే మార్కెట్ నిర్మాణం

● నిధుల కొరత వల్లే పనుల్లో జాప్యం

ఆర్మూర్ రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ప్రధాన రహదారి పక్కనే నిర్మిస్తున్న వెజ్ అండ్ నాన్ వెజ్ (సమీకృత) మార్కెట్ పునాది దశలోనే నిలిచి పోయింది. అన్ని హంగులతో అందరికి సౌకర్యంగా మార్కెట్ నిర్మిం చాలన్న ఉద్దేశంతో అప్పటి ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి రూ.7 కోట్ల 20లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. అనం తరం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పెర్కి ట్‌లోని 44, 63వ జాతీయరహదారి కూడలి పక్కన ఇరుకు స్థలం లో మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ మార్కెట్‌ను తరలించి అన్ని హం గులతో నూతన మార్కెట్ నిర్మించాలని ఆర్అండ్‌బీ కార్యాలయ స్థలంలో పనులు ప్రారంభించారు.



పెర్కిట్‌లో పిల్లర్ల దశలోనే నిలిచిన మార్కెట్ పనులు

ఆదాయం ఉన్న వసతులు కరువు..

పెర్కిట్‌లోని ప్రస్తుతం బస్టాండ్ సమీపంలో అంతర్గత రోడ్డుకు ఇరువైపుల ప్రతీరోజు కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. ఆర్మూర్ ప్రాంతంలోని వివిధ మండలాలతో పాటు వివిధ గ్రామాల రైతు లు, నిర్మల్ జిల్లా రైతులు సైతం తాము పండించిన కూరగాయలను పెర్కిట్ మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. దూర ప్రాంతం నుంచి కూరగాయలు తీసుకువచ్చే విక్రయించే వారితో పాటు వినియోగ దారులతో మార్కెట్ నిత్యం రద్దీగా ఉంటుంది. పేరుకు పెద్ద మార్కెట్ అయిన వసతులు కరువై ప్రజలు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. మార్కెట్‌లో ప్రజలు, వినియోగదారులు ఎండకు, వానకు ఇబ్బందులు పడాల్సిందే తప్ప షెడ్ల నిర్మాణం లేకపోవడంతో అసౌకర్యంగా మారింది. దీంతో గత పాలకులు మార్కెట్‌ను తరలించి అన్ని హంగులతో వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చి నిధులు మం జూరు చేయించారు. ప్రారంభమైన పనులు మాత్రం పిల్లర్ల దశ లోనే ఆగిపోయాయి. ఆర్మూర్ మున్సిపాలిటీకి మార్కెట్ వల్ల ఆదా యం వస్తున్న కనీస సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదని విమ ర్శలు వస్తున్నాయి. మామిడిపల్లి గ్రామ పంచాయతీ వద్ద పెర్కిట్ లో రెండు చోట్ల మార్కెట్‌ను నిర్వహిస్తున్నారు. మార్కెట్‌ల నిర్వ హణ ద్వారా మున్సిపాలిటీకి లక్షల్లో ఆదాయం సమకూరుతుంది. నూతనంగా నిర్మిస్తున్న వెజ్ అండ్ నాన్‌వెజ్ (సమీకృత) మార్కె ట్‌ను తొందరగా నిర్మించి తమ సమస్యలను దూరం చేయాలని విక్రయ వినియోదారులు కోరుతున్నారు.

ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పనులు ప్రారంభిస్తాం

● రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

గత ప్రభుత్వం వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. పనులు కొంత మేరకు ప్రారంభ మయ్యాయి. ప్రభుత్వం మారగానే రాష్ట్రవ్యాప్తంగా పనులు నిలిచి పోయా యి. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పనులు ప్రారంభించి మార్కెట్ భవన నిర్మాణాన్ని పూర్తిచేసి రైతులకు, ప్రజల కు ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటాం.



యాద్గార్‌పూర్‌లో బోనాలు ఎత్తుకుని వెళ్తున్న మహిళలు

యాద్గార్‌పూర్‌లో ఘనంగా బోనాల పండుగ

కోటగిరి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని యాద్గార్‌పూర్ గ్రా మంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఇటీ వల గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవ తలకు శనివారం ప్రత్యేకంగా బోనాలు సమర్పించారు. ప్రతి ఇంటి నుంచి మ హిళలు బోనాలు ఎత్తుకుని భాజాభజంత్రీలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. చెరువు కట్ట వద్ద గంగమ్మ ఆలయంలో అభిషేకం, హా రతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలను కొలిచినప్పుడే గ్రామం సుభిక్షంగా ఉంటుందని, పంటలు సమృద్ధిగా పండుతాయని గ్రామస్థులు ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు కిష్టయ్య, కృష్ణకుమార్, సా యిలు, లక్ష్మణ్, లాలయ్య, ముత్తయ్య, మహేష్ గౌడ్, శ్రీధర్, కాశీరాం, చంద్రశేఖ ర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన విద్యార్థి

భీమ్‌గల్ రూరల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబా నగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని తాళ్లకుంట తండాకు చెందిన లింబాద్రి అనే విద్యార్థి ఎవరెస్ట్ అడ్వెంచర్ శిబిరానికి ఎంపికై, రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 20 మంది విద్యార్థులతో మే నెలలో ఎవరెస్టు శిఖిరానికి వెళ్లారు. శనివారం నాటికి 5,150 మీటర్ల ఎత్తులోని నార్త్ ఎవరెస్ట్ బేస్ క్యాంపు చేరుకున్నారు. ఈ విద్యార్థి ప్రస్తుతం నిజామా బాద్‌లోని నూత్‌పల్లి బాలుర పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువు న్నాడు. చిన్న వయసులోనే ఎవరెస్ట్ అధిరోహించిన విద్యార్థినిని గ్రామస్థులు అభినందించారు.

పల్లెల్లో సాగు సందడి

మద్నూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడంతో అన్నదాత కదిలాడు, ఏరువాక పౌర్ణమికి ముందే సాగు పనులు ప్రారంభమయ్యాయి. రైతులు తమ భూముల్లో పత్తి కట్టే తీయడం భూములను దుక్కులు దున్నడం యంత్రాలు, ఎ ద్దుల సాయంతో వ్యవసాయం భూములను సిద్ధం చేస్తున్నారు. సేం ద్రియ ఎరువులు చల్లుతున్నారు. ఒక పక్క విత్తన శుద్ధి చేస్తూ మరో పక్క విత్తనాలు చక చక వేస్తున్నారు. పల్లెలు వ్యవసాయ పనులతో కళకళలాడుతున్నాయి. ఉమ్మడి మద్నూర్ మండలంలోని ఆయా గ్రా మాలలోని గ్రామ శివారులో రైతులు వ్యవసాయ కూలీలతో కళకళ లాడుతున్నాయి. రైతులు తమ భూముల్లో పంటలు సాగు చేయడా నికి సిద్ధమయ్యారు. నైరుతి రుతు పవనాలు ముందస్తుగానే ప్రవేశిం చడంతో ముందస్తు వానలు పడుతున్నాయి. రైతులు సాంప్రదాయకం గా విశ్వసించే మృగశిర కార్తి సైతం జూన్ 8న ప్రవేశిస్తుండడంతో ఇప్పటికే వర్షాలు బలంగా కురియడంతో ఆరుతడి పంటలు వేయడా నికి రైతులు తమ పంట భూముల్లో పనులు చేసుకుంటున్నారు.



భూముల్లో పత్తి కట్టే ఏరుతున్న కూలీలు



వ్యవసాయ పనులకు ఎద్దులను తీసుకెళుతున్న రైతు

ఖాళీగా ప్రభుత్వ వృద్ధాశ్రమం

● రాంపూర్‌లో ప్రారంభమైన ఏకైక ప్రభుత్వ వృద్ధాశ్రమం
● సర్వ హంగులు, వసతుల కల్పనతో ఏర్పాటు ● నిర్వహణ బాధ్యతలు చూస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ

డిచ్‌పల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): ఎవరూ లేని అనాథ వృద్ధులకు అం డగా ఉండేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో రాంపూర్ (డి) గ్రామంలో వృ ద్ధాశ్రమం ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ ప్రత్యేక కృషితో ఈ అనాథ ఆశ్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వృద్ధ ఆశ్రమంలో అ న్ని రకాల సేవలు అందించేందుకు వసతులు కల్పించారు. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా గదులను ఏర్పాటు చేశారు. సుమారు కోటిన్నర రూపాయలతో ఈ ప్రభుత్వ వృద్ధ ఆశ్రమం నిర్మించారు. వృద్ధ ఆశ్రమం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయించారు. దీనిని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. వృద్ధులకు ఉదయం టీ, టిఫిన్స్, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనం అందిస్తున్నారు. కానీ ఆ శ్రమంలో ప్రవేశాలపై ప్రచారం లేకపోవడంతో వృద్ధు లు ఏవరు రాలేదు. ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క మహి ళ వృద్ధురాలు ఉంటుంది. ఆశ్రమం పచ్చని చెట్లు, ప చ్చిక బైళ్లతో ప్రశాంతమైన వాతవరణం కల్పించారు. విస్తీర్ణమైన గదులు, మంచాలు, ఆధునాతన ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. ఆశ్రమం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత పర్యవేక్షిస్తున్నారు. ఇలా అన్ని రకాల సర్వహంగులు వసతులు ఉన్న ఈ ఆశ్రమంపై ప్రచా రం లేకపోవడంతో వృద్ధులు రావడం లేదు. జిల్లా, మండల అధికారులు ఈ ఆశ్రమంపై ప్రచారం కల్పించి వృద్ధులకు సేవలు అందించాలని స్థాని కులు కోరుతున్నారు. జిల్లాలో ఏకైక ప్రభుత్వ వృద్ధ ఆశ్రమం కావడం గమనార్హం. అనాథ వృద్ధులు ఏవరైన ఉంటే 98499 33300 నంబర్‌కు సంప్రదించాలని రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు తెలిపారు.



రాంపూర్‌లోని ప్రభుత్వ వృద్ధాశ్రమం ఇదే



పురుషులకు, మహిళలకు వేర్వేరుగా గదుల ఏర్పాటు



ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు



ఆశ్రమంలో పచ్చని చెట్లు



కళ్యాణి గ్రామంలో మురుగు కాలువలో చెత్తాచెదారం



మురికి కాలువలలో పెరిగిన పిచ్చి మొక్కలు

సమస్యల వలయంలో గ్రామాలు

● పల్లెల్లో కానరాని ప్రత్యేక అధికారులు
● పారిశుధ్యం అస్తవ్యస్తం ● పెరుగుతున్న సమస్యలు
● ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు

ప్రగతి పట్టుకొమ్మలాంటి పల్లెలు.. స్థానిక పాలకులు లేక వెలవెల బోతు న్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన అనంతరం ప్రత్యేక అధికారు లను నియమించినప్పటికీ వారి పర్యవేక్షణ కొరవడి సమస్యల ఒడిలో కొట్టు మిట్టాడుతున్నాయి. ఇటు మాతృ శాఖలో విధులు నిర్వహిస్తూ అటు జీపీ బాధ్యతలను విస్మరిస్తున్నారు. దీంతో తమ సమస్యలు ఎవరికి చెప్పు కోవా లో తెలియక గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎల్లారెడ్డి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న 526 గ్రామాలకు ప్రభుత్వం గెజిట్ స్థాయి అధికారులకు గ్రామాల ప్రత్యేక అధికారులుగా నియమించింది. మాతృ శాఖతో పాటు అ దనంగా అప్పగించిన బాధ్యతలను కార్యదర్శుల భాగస్వామ్యంతో అధి కారు లు నెరవేర్చాల్సి ఉంటుంది. ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో అమలు చేయడం, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించి స మస్యలు ఉన్నచోట చక్కదిద్దాల్సి ఉంటుంది. దాంతో పాటే ఇంటి పన్ను వసూలు పారిశుధ్య పనులపై దృష్టి సారిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చే యాలి. ప్రత్యేక అధికారులు కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీవో, మండల ప్ర త్యేక అధికారులు కలిసి పక్షం రోజులకు లేదా నెల రోజులకు ఒకసారి గ్రామసభలు నిర్వహించాలి కానీ. ఏ గ్రామంలో సభలు నిర్వహించిన దాఖ లాలు లేవన్నట్లు తెలుస్తోంది. మాతృ శాఖకు న్యాయం చేయకపోతే అద నపు బాధ్యతలు నిర్వహించలేక తలలు పట్టుకుంటున్నారు. రెండు పడవల మీద ప్రయాణం వారికి కష్టంగా మారింది.

● అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

ఎల్లారెడ్డి మండలంలో కళ్యాణి గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చే యకపోవడంతో వ్యర్థ జలాలు నివాసాల మధ్య నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశువుల నీటి తొట్టిలలో కొన్ని నిరుపయోగంగా ఉండగా మరికొన్నింటిలో సరిగా నీరు లేకపోవడం శుభ్రపరచలేకపోవడం వంటి స మస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా పల్లె ప్రకృతి వనాల నిర్వహణ లేక అధ్వానంగా మారింది. గ్రామా లలో సేకరించిన తడి, పొడి చెత్త నామమాత్రంగా వేరుచేసి గ్రామ శివారు ప్రాంతాలలో పారబోస్తున్నారు. తిమ్మారెడ్డితండా, హాజీపూర్ గ్రామ పంచా యతీలతో పాటు చాలా గ్రామాల్లో ఉన్న క్రీడా ప్రాంగణలలో కొన్ని చోట్ల బోర్డులు ఏర్పాటు చేశారు, కానీ ఆట వస్తువులు ఏర్పాటు చేయలేదు. మరికొన్ని గ్రామాలలో ఉన్న క్రీడా ప్రాంగణాలలో పిచ్చి మొక్కలు రాళ్ల ఉండడంతో గ్రామీణ ప్రాంత యువకులు క్రీడలకు దూరమవుతున్నారు. ఇ లా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలతో స్థానికులు తీవ్ర సౌకర్యానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా స్థానిక ఎన్నికలు జరిగి సరంచులు కొలు వుదీరేవరకు ఈ కష్టాలు తప్పేలా లేవని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్క రించే విధంగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

● ప్రత్యేక అధికారే తెలియదు

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు పెరిగిపోతున్నాయి. పట్టించుకునే వారు లేక ముందుకు సాగని మురికి కాలువలు పేరుకు పోయిన పల్లెలు కళ తప్పాయి. సమస్యల గురించి ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో గ్రామస్తులు కొట్టుమిట్టాడుతున్నారు. అందుబాటులో లేని ప్రత్యేక అధికారి పని భారంతో కార్యదర్శి సతమతమవుతున్నారని దీం తో సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు పేర్కొన్నారు. అసలు ఇప్పటి వరకు ప్రత్యేక అధికారి ఎవరో కూడా గ్రామాలలో ఉన్న చాలా మంది ప్రజలకు తెలియయని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. గ్రామా లలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో సీజనల్ సమస్యలు పెరగ నున్నాయని ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజా గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభి ప్రాయపడుతున్నారు.



మీసన్‌పల్లి గ్రామ శివారులో చెత్తను కాలుస్తున్న దృశ్యం

ఘనంగా వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి , జూన్ 7 (ఆంధ్రజ్యోతి): తొర్లికొండ గ్రామంలో శనివారం వేంక టేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘ నంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునుంచే భక్తులు కొండపైకి చేరుక న్నా రు. అనంతరం స్వామివారి పల్లకిని కొండపై చుట్టూ ప్రదక్షణ చేయించారు. ఆ లయం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సం జీవ్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న దోమకొండ కాంగ్రెస్ నాయకులు


నాగిరెడ్డిపేట ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

దోమకొండ, జూన్ 7(ఆంధ్రజ్యోతి):బక్రీద్ పండగ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ నివాసంలో దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు షబ్బీర్‌అలీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్‌అలీతో పాటు రాష్ట్ర నాయకులు నయీం, ఇలీయాస్‌లకు వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి,డీసీసీ జనరల్ సెక్రటరీతాటిపల్లి శ్రీకాంత్, అబ్రబోయిన స్వామి,పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, నాయకులు నల్లపు శ్రీనివాస్, అండెం శంకర్‌రెడ్డి, ఐరేని నర్సయ్యగోపాల్‌రెడ్డి, మర్రి శేఖర్, సంతోష్‌రెడ్డి, నర్సారెడ్డి,రమేష్, బాల్‌రాజు,మద్దుల సత్యనారాయణ,శ్రీహరిపాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలో ముస్లింలు శనివారం ఈద్-ఉల్-అజ్హా (బక్రీద్) పండగ వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనం గా జరుపుకొన్నారు. మండలంలోని ముస్లింలు ఉదయాన్నే వేకువజామున లేచి గుసుల్ స్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు వెళ్లి సామూహిక ఈద్ నమాజ్ ప్రార్థనలు చేశారు. మండలంలోని నాగిరెడ్డిపేట, తాండూర్, మాల్తుమ్మెద, ఆత్మకూర్ తదితర గ్రామాల్లోని ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ఈద్ నమాజ్ ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని ఈద్గాలో ఇమాం సూఫీ షా మొహ్మద్ షరీఫోద్దీన్ శత్తారి ఉల్ ఖాద్రీ నమాజ్ ప్రార్థనలు చదివించారు. నమాజ్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు కుల మతాలకు అతీతంగా ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా ఈద్గా వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో బక్రీద్ పండుగ వేడుకలు ప్రశాంతంగా జరిగాయి.

మహమ్మద్‌నగర్: మహమ్మద్ నగర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ముస్లింలు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మజీద్,ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, పేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ముస్లింలు చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగను జరుపుకున్నారు. ప్రజలంతా పాడిపంటలతో,ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నట్లు ముస్లిం పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గున్కల్ సొసైటి చైర్మన్ వాజిద్‌అలీ, బూర్గుల్ మాజీ సర్పంచ్ అఫ్జల్, నాయకులు అహ్మద్‌అలీ, ఇఫ్తెకర్, షకీల్, షఫీ, రఫీ, రాజన్న, సోషల్‌మీడియా కన్వీనర్ మహమ్మద్ హాఫీజ్, గున్కల్, నర్వ, బూర్గుల్, షేర్గన్ పల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం బక్రీద్ పండుగను మైనారీటీలు ఘనంగా జరు పుకున్నారు. ఉదయాన్నే స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించిన సోదరులు గ్రామాలలో ఉన్న ఈద్గాల వద్దకు చేరుకుని ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. ముస్లిం లందరూ సన్మార్గంలో నడవాలని, అల్లా చూపిన బాటలో పయనిం చాలని సూచించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు చెపుకున్నారు.

బాన్సువాడటౌన్: బాన్సువాడ పట్టణం , మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ముస్లింలు బక్రీద్ సండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం అందరూ కలిసి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి విందు భోజనం చేశారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ , నాయకులతో కలిసి ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగం గంగారెడ్డి , దుద్దాల అంజిరెడ్డి , ఏజాస్ , కాసుల రోహిత్ , నార్ల రవీందర్ తదితరులున్నారు.

దోమకొండ: మండల కేంద్రంతో పాటు ముత్యంపేట, చింతమాన్‌పల్లి, అంబార్‌పేట గ్రామాల్లో శనివారం బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం మస్లీం సోదరులు ఈద్గల వద్ద ప్రత్యేక నమాజ్ చేశారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఎస్సై స్రవంతి సిబ్బందితో కలసి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


లింగంపేటలో ..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ముస్లిం సోదరుల ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా హిందువులు సైతం ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

లింగంపేట: భక్తి విశ్వాసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన లింగంపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మత పెద్దలు ఫారూక్, అబ్దుల్ ఖదీర్, వాహబ్, ఇబ్రహీం, రషీద్‌లతో ముస్లింలు ఉన్నారు.

సదాశివనగర్: మండలకేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో బక్రీద్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో ఈద్గాల వద్దకు వెళ్లి ప్ర త్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ ముబారక్ తెలియజేసుకున్నారు. చిన్నారుల ప్రత్యేకప్రార్థనలు ఆకట్టుకున్నాయి. హిందు ముస్లిం భేదభావం లేకుండాసాదరంగా ఆహ్వానిస్తూ భోజనాలు చేశారు.



బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు


ఎల్లారెడ్డిలో ఈద్గా వద్ద ముస్లీం మత పెద్దలు


ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ముస్లింలు

ఈసారి ఇంటిగ్రేటెడ్‌లో అడ్మిషన్‌లు జరిగేనా?

(5వ పేజీ తరువాయి)

పలుచర్యలు తీసుకుంటుంది. పాఠశాలలు, ఇంటర్మీడియట్ విద్యా ద్వారా అట్టడుగుస్థాయి అభివృద్ధిని ఎక్కువగా ప్రైవేట్ రంగానికి వెళుతూ ఫీజులు చెల్లించలేకపోతున్నారు. ఇందులో భాగంగా కార్పొరేట్ స్థాయి బోధనలు అందించాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసి నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధనలను అందించాలని నిర్ణయించింది. డిజిటల్ స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలతో సహా కళా బోధన సౌకర్యాలు, అత్యాధునిక వసతులతో పాఠశాలలను నిర్మించనున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో తరగతి గదులు, ల్యాబరోటరీలే కాకుండా ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్‌బాల్ మైదానాలు, బాస్కెట్ బాల్, అవుట్‌డోర్ జిమ్,సౌకర్యాలను కల్పించనున్నారు.

ప్రస్తుతం జిల్లాలో 60 రెసిడెన్షియల్ స్కూళ్లు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 60కిపైగా రెసిడెన్షియల్ స్కూళ్లు ఉన్నాయి. ఆయా రెసిడెన్షియల్ స్కూళ్లలో వేల మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారు. 19 కేజీబీవీలు, 11 సొసైటీ స్కూళ్లు 6, మైనార్టీ వెల్ఫేర్ స్కూళ్లు 6, మహాత్మాగాంధి జ్యోతిబాపూలే పాఠశాలలు 8, ఆదర్శ పాఠశాలలు 6, 4 ట్రైబర్ వెల్ఫేర్ స్కూళ్లు, ఒక్కొక్కటి చొప్పున అర్బన్ రెసిడెన్షియల్, ఆశ్రమ రెసిడెన్షియల్, ఇతర పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు జిల్లాలో కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక హంగులతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ రెసిడెన్షియల్ స్కూళ్లు అడ్మిషన్‌లు ప్రారంభిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య


పెంటయ్య(ఫైల్)

రాజంపేట,జూన్ 7(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో శనివారం జంగిటి పెంటయ్య (48) అనే రైతు అప్పుల బాధతో పంట చేనులోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. ఎస్‌ఐ, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెంటయ్య తన 20 గుంటల భూమితో పాటు 3 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నాడు. బోర్ వేయడంతో పాటు ఇద్దరు కుమార్తెల పెళ్లిలు చేయడం, తన భూమితో పాటు కౌలుకు తీసుకున్న భూమిలో మొక్కజొన్న పంట వేసేందుకు పెట్టు బడి కోసం అప్పులు తీసుకువచ్చాడు. పంట దిగుబడి రాకపోవడంతో పంట కోసం చేసిన అప్పులు గతంలో చేసిన అప్పులు కలిసి సుమారు 6లక్షల వరకు ఉండడంతో ఎలా తీర్చాలో తెలియక మనస్థాపంతో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య రాజమణి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

భిక్కనూరు, జూన్ 7(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది ఒకరు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకు న్నట్లు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన ఆకారం స్వామి(39) గత కొంతకాలంగా మతిస్థిమితం బాగాలేక నోవడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రుల్లో చికిత్స చేయిం చారు. దింతో అతడు సరిగా పనిచేలేక అప్పులు పెరగడంతో జీవి తంపై విరక్తి చెంది గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలి పారు. మృతుడి భార్య సంధ్యారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చదివి జీవితంలో ఉన్నతస్థాయిలో నిలవాలి


దోమకొండలో విద్యార్థి శ్రీవల్లిని అభినందిస్తున్న ఎస్సై

దోమకొండ, జూన్ 7(ఆంధ్రజ్యోతి):కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఎస్సై డి. స్రవంతి అన్నారు. మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీవల్లి పదవ తరగతిలో 566 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సిబ్బందితో కలసి ఎస్సై శాలువాతో సన్మానించి అభినందించారు. జీవితంలో ఒక లక్ష్మాన్ని ఎంచుకుని చదువులో ముందుండాలన్నారు. ఎంచుకున్న లక్ష్మాన్ని చేరుకునే వరకు ఎన్ని ఆటాంకాలు వచ్చిన ముందుకు సాగాలని సూచించారు. సాధించాలనే తపన ధృడంగా ఉంటే జీవితంలో అనుకున్నది తప్పకుండా చేరుకోగలమన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, పీసీలు ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గెంటేసి ఇంటికి తాళం

(5వ పేజీ తరువాయి)

చేసుకుని నిజామాబాద్‌లో ఉంటుండగా గత నెల రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి తనకు అప్పులు ఎక్కువ య్యాయని నీ పేరుపై ఉన్న భూమిని సైతం పంపకాలు చేపట్టాలని, తనకు వచ్చే భూమిని విక్రయించి అప్పులు కట్టుకుంటానని తల్లిదండ్రులను వేధించ సాగాడు. తాము బతికున్నంత కాలం ఎవరికి ఈ భూమిని పంచనని వారు చెప్పగా మరోమారు గొడవపడి వారిని ఇంట్లో నుంచి శుక్రవారం బయటకు వెళ్లగొట్టి వారి బట్టలను, వంట సామగ్రిని శుక్రవారం బయటకు వేసి ఇంటికి తాళం వేసుకుని తల్లిదండ్రులపై ఉన్న భూమి తాలుకు పట్టాపాస్ బుక్కులను తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో వృద్ధ దంపతులు కుల పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా తీసుకుపోయిన పట్టాపాస్ బుక్కులను తిరిగి అప్పగించాడు. ఈ మేరకు శనివారం ఏఎస్పీ చైతన్యరెడ్డి వద్దకు వృద్ధ దంపతులు వెళ్లి వారి గోడును వెళ్లబోసుకున్నారు. తమను తమ మూడవ కుమారుడు భూమి పంపకాలు చేయాలని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ప్రతిరోజూ గొడవ పడుతున్నాడని, ఇంట్లో నుంచి గెంటేసి ఇంటికి తాళం వేసుకున్నాడని వివరించారు. తన కుమారుడు చేసిన అప్పులకు తన భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఈ వయసులో ఎవరు బాగా చూసుకుంటే వారికే ఈ భూమిని ఇస్తామని తమకు న్యాయం చేయాలని ఏఎస్పీని ప్రాధేయపడ్డారు. దీంతో వెంటనే స్పందించిన ఏఎస్పీ న్యాయం చేస్తానని భిక్కనూరు పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఎస్సైని కలవాలని తనకు అన్ని వివరిస్తానని వారికి హామీ ఇచ్చారు. దీంతో భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో వృద్ధ దంపతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రం అతడి భార్య సునీతతో పాటుగా భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

కామారెడ్డిలో ఒకరి అదృశ్యం

కామారెడ్డిటౌన్,జూన్ 7(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో నివాసముంటున్న తొడుపునూరి మహేష్ కని పించకపోయినట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మహేష్ స్వస్థలం సిద్దిపేట కాగా కామారెడ్డిలో నివాసం ఉంటున్నాడు. భార్య భర్తల గొడవ కారణంగా భార్యతన పుట్టింటికి వెళ్లిపోగా ఒక్కడే కామారెడ్డిలో నివసిస్తున్నాడు.ఈనెల 2నఅతని తండ్రి అయిన తోడుపునూరి జయప్రకాష్ మహేష్ ఫోన్‌కు ఎన్నిసార్లు ఫోన్‌చేసిన స్విచ్‌ఆఫ్ రావడంతో సిద్దిపేట నుంచి వచ్చి కామారెడ్డిలో అతను నివసిస్తున్న ఇంటివద్దకు వెళ్లిచూడగా ఇంటికితాళం వేయడంతో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా కేసునమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో సంకల్ప సహకారం


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

లింగంపేట,జూన్ 7 (ఆంధ్రజ్యోతి): లింగంపేట మండల కేంద్రం లో శనివారం బీజేపీ ఆద్వర్యంలో సంకల్ప సహకార కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 11సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మోదీ 11 సంవ త్సరాల కాలంలో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పైల కృష్ణారెడ్డి అన్నారు. నోట్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, త్రిపుల్ తలాక్, రామ మందిర నిర్మాణం, డిజిటల్ ఇండి యాలాంటి ఎన్ని మార్పులను తీసువచ్చి ప్రపంచంలో భారతదేశాన్ని నెం.1 స్థానానికి తీసుకు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దత్తురాంలు, రాంచందర్, విష్ణు, సుభాష్, ప్రసాద్, కిషన్, ముకుంద్‌రెడ్డి, ఉదేష్‌లతో పాటు బీజేపీ నాయకులు ఉన్నారు.

చుక్కాపూర్ ఆలయ అభివృద్ధికి విరాళం

మాచారెడ్డి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ అభివృద్ధికి ఆరేపల్లికి చెందిన రంగోళ్ల లత-నర్సారెడ్డి దంపతులు శనివారం రూ.10,116లను విరాళంగా అందజేసినట్లు ఆలయకమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతను ఘనంగా సన్మా నించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీధర్‌రావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న దాతలు

పలు చోట్ల బడిబాట కార్యక్రమం

● జుక్కల్ మండలంలో 4,500 టెస్టు బుక్‌లు ఉచితంగా పంపిణీ ● ఇంటి వద్ద పిల్లలకు పాఠశాలలో చేర్పించడమే బడిబాట లక్ష్యం


బడిబాటలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి తిరుపతయ్య (ఫైల్)


బడిబాటలో పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు

జుక్కల్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలో వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాలలో ఉన్నత పాఠశాలలు మొత్తం కలిపి 4,500 విద్యార్థులు చదువుతున్నారు. వారికి చదువుకోడానికి ఉపయోగపడే టెస్టు బుక్స్ 4,500 రానున్నాయని మండల విద్యాధికారి తిరుపతయ్య తెలిపారు. ఈనెల మూడో తేదీ నుండి 13వ తేదీ వరకు బడిబాట కార్యక్ర మానికి ప్రతి గ్రామంలో అపూర్వ స్పందన లభిస్తుందని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సహకరిస్తున్నారు అని ఆయన అన్నారు. వేసవికాలంలో పిల్ల లు ఇంటి వద్దనే ఉంటూ వారి తల్లిదండ్రులకు వివిధ పనులకు సహాయ సహకారాలు అందించారు. జూన్ 12 నుండి పాఠశాలలో పునఃప్రారంభమ వుతున్న సమయంలో తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల లకు పంపాలని ఉపాధ్యా యులు బడిబాట కార్యక్రమాలలో తల్లిదండ్రులకు అవగాహన సమా వేశం కల్పిస్తున్నారు. డ్రాప్రోడ్ పిల్లలు పాఠశాలలో వారంతట వారొచ్చి ప్రవేశాలు తీసుకున్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రతి గ్రామా లలో బడిబాట కార్యక్రమానికి గ్రామ పెద్దలు సహకారంతో లక్ష్యం నెరవేర్చమని విద్యాశాఖ అధికారులు అంటున్నారు.ప్రభుత్వబడులు చదివే విద్యార్థులకు ఉచితంగా బట్టలు పుస్తకాలు మధ్యా హ్న భోజనం అందించి నాణ్యత గల విద్య నేర్పడమే ప్రభుత్వ లక్ష్య మని గ్రామ సభలో పేర్కొంటున్నారు. నిరుపేద కుటుం బాలకు చెందిన విద్యా ర్థులు ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతచదువులు చదువుకోవాలని విద్యాశాఖ అధికా రులు తెలిపారు.

మద్నూర్: మద్నూర్ మండల కేంద్రంలో శని వారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆద్వర్యంలో బడిబాట కార్య క్రమం నిర్వ హించారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీవర్కర్ , ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అమలులోను ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు జ్యోతి, వసంత లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ చంప బాయిపాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ అందుతుందని లింగారెడ్డిపేట్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దాసిరాం అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీడీ కాలనీలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థు లు ఉన్న ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చదివితే లభించే ఉపయోగాల గురించి వివరించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ తెలుగు మీడియం బోధన కల్పించిందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రామకృష్ణ, ఉమాదేవి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


కన్నాపూర్‌లో..

రామారెడ్డి: రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామంలో శనివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామా నికి చెందిన 15 మంది విద్యార్థిని, విద్యార్థులు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారని ఇదే విద్యార్థులను కన్నా పూర్ పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఉపాధ్యాయుడు బాలకిషన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు పాఠశాల విద్యా భోజనం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి చెరువులో పంచాయతీ కార్యదర్శి మృతదేహం

● హత్య చేసి చెరువులో పడేసినారని ఆరోపణ ● సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

పిట్లం జూన్7(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామ శివారులోని రెడ్డి చెరువులో చిన్నకొడప్‌గల్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి ధారవత్ క్రిష్ణ(31) రెడ్డి చెరువులో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, రెడ్డి చెరువులో మృతదేహన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం శనివారం ఉదయాన్నే అందిం చారు.ఎస్సై రాజు సమాచారం మేరకు ఉదయాన్నే చెరువు వద్దకు వెళ్లి మృతదేహన్ని చూసి గ్రామపంచాయితీ కార్యదర్శిగా గుర్తించారు.సంఘటన స్థలానికి బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి, రూరల్ సీఐ రాజేష్ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.పోతురెడ్డిపల్లి తండావాసులు, కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శిని కావాలనే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్యా చేసి రెడ్డి చెరువులో బైక్, మృతదేహన్ని పడేసినారని ఆరోపించారు.హత్యా చేసిన వారిని పట్టుకునే వరకు మృతదేహన్ని తీయొద్దని పోలీసులకు చెప్పినారు.రెడ్డి చెరవు నుంచి జాగీలాలు కొంత దూరంవెళ్లి తిరిగిరావడం జరిగింది.హత్యా చేసిన నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసులకు వేడుకున్నారు.మృతుడుపిట్లం మండలం పోతురెడ్డిపల్లి తండాకు చెందిన దారవత్ క్రిష్ణ, పిట్లం మండలం చిన్నకొడప్‌గల్ గ్రామపంచాయతీగా విధులు నిర్వహిస్తున్నారు.మృతునికి కొడుకు, కూతురు ఉన్నారని తండా వాసులు తెలిపారు.


వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ, క్రిష్ణ(ఫైల్)

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కరాటే కిడ్
ప్రియా 70 - ఖలేజా
ప్రియా 35 - సింగిల్

బాన్సువాడ

మహేశ్వరి - థగ్ లైఫ్
వెంకటేశ్వర - శ్రీశ్రీశ్రీరాజావారు

చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190